TIMES OF VARTHA (06-04-2025)MA_times of varha main (13-2).qxd 4/5/2025 7:59 PM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ ఆదివారం, 06 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 245 పేజీలు 08 వెల : 6/-




## వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడే

**రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ :** 'వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుంది' అని, 'మున్ముందు ఇతర మతాలను లక్ష్యం చేసుకోవడానికి ఆనవాయితీ అవుతుంది' అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. వక్ఫ్ బిల్లు ఆమోదం తరువాత కాథలిక్ చర్చి భూమిపైకి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఇప్పుడు దృష్టి మరల్చిందని పేర్కొంటున్న ఒక వ్యాసాన్ని రాహుల్ గాంధీ 'ఎక్స్' పోస్ట్‌లో పంచుకున్నారు. 'వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను, కానీ అది భవిష్యత్తులో ఇతర మతాలను లక్ష్యం చేసుకోవడానికి ఒక ఆనవాయితీని నెలకొల్పుతుంది' అని రాహుల్ 'ఎక్స్'లో రాశారు. 'ఆర్ఎస్ఎస్ తన దృష్టిని క్రైస్తవులపైకి మళ్లించేందుకు ఎక్కువ కాలం పట్టలేదు' అని ఆయన ఆ వ్యాసాన్ని ప్రస్తావిస్తూ తన పోస్ట్‌లో రాశారు. 'అటువంటి దాడుల నుంచి మన ప్రజలను రక్షించే ఏకైక కవచం రాజ్యాంగం. దానిని సమర్థించడం మన ఉమ్మడి కర్తవ్యం' అని రాహుల్ పేర్కొన్నారు. భూములపై ఆధిపత్యంలో వక్ఫ్ బోర్డును కాథలిక్ చర్చి దాటిందని పేర్కొంటున్న మరొక వ్యాసాన్ని కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ కూడా పంచుకున్నారు. 'జోస్యం చెప్పిన ప్రకారం మొదట ఒక మతాన్ని లక్ష్యం చేసుకున్నారు, ఇప్పుడు మరొక మతంపైకి దృష్టి మళ్లింది' అని వేణుగోపాల్ ఆరోపించారు.

## మావోయిస్టులు

# ఆయుధాలు వీడండి

**కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**



**న్యూఢిల్లీ :** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లో దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. " బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జన జీవన స్రవంతిలో కలిసి పోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చని పోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరి జనుల అభివృద్ధిని ఆపలేరు " అని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా, ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్టు చెప్పారు.

### 50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం

50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారని చెప్పారు. అయితే స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు , ఆరోగ్యబీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ. కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం..

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ అందుకున్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ శ్రీలంక పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయక.. మోదీని మిత్ర విభూషణ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ అవార్డు అందుకోవడానికి ఆయన అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం పొందినందుకు ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు దిస్సనాయకకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు. "ఇది శ్రీలంక–భారతదేశ ప్రజల మధ్య చారిత్రక సంబంధాన్ని, లోతైన స్నేహాన్ని చూపిస్తుంది. దీనికి నేను శ్రీలంక ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఆయన అన్నారు.

## ఈసారి ఎమ్ఐఎమ్ కోటలు బద్దలు కొడతాం

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

అందరూ తమకు సంఖ్యా బలం లేదంటున్నారు కానీ అభివృద్ధి ఆకాంక్షించేవారు బిజెపికి ఓటు వేయబోతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మాదేనని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఎవరున్నా మజ్లిస్ కు హైదరాబాద్ రాసివ్వడం రివాజుగా మారిందని విమర్శించారు. ఈసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయని చెప్పారు. అధికారంలో ఎవరుంటే వాళ్లతో అంటకాగి.. హైదరాబాద్ ను దోచుకోవడం ఎమ్ఐఎమ్ కి పరిపాటి అయిందని మండిపడ్డారు. ఈ సారి ఎమ్ఐఎమ్ కోటలు బద్దలు కొడతామని పేర్కొన్నారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజం అని అన్నారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది బిజెపినే అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఏడురోజుల్లో కొత్త రేషన్‌కార్డులు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

రానున్న ఏడు రోజుల్లో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం, కట్టుకాచారంలో పర్యటించి రూ.3 కోట్లతో చేపట్టిన రాయగూడెంతక్కెళ్లపాడు వయా క ట్టుకాచారం రహదారి వరకు చేపట్టిన రో డ్డు అభివృద్ధి, పటిష్టపరిచే పనులకు శంకుస్థాపన చేశారు. పభుత్వం మంజూరు చేసి న వివిధ రోడ్డు నిర్మాణ పనులను 10 రో జులలో ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. గత సెప్టెంబర్‌లో రికా ర్డు స్థాయిలో కురిసిన వర్షాల కారణంగా రై తులు తీవ్రంగా నష్టపోయారని, రోడ్లు దె బ్బతిన్నాయని,తాత్కాలికరోడ్లమరమ్మ తు, విద్యుత్ లైన్‌ల పునరుద్ధరణ, ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలకు పరిహారం, ఇసుక మేటలు వచ్చిన పొలాలకు సైతం నష్టపరిహారం అందించామన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో రూ.950 కోట్ల పైగా రోడ్డు పనులు మంజూరు చేశామన్నారు. జంక్షన్ నుంచి కట్టుకాచారం వరకు రూ.3 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు టెండర్లు పూర్తి చేశామని, రాబోయే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కట్టుకాచారం నుంచి బుట్లగుంట వాగు వరకు రూ.2.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరు చేశామన్నారు. కట్టుకాచారం నుంచి తక్కెలపాడుకు రూ.2 కోట్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు రూ.41.5 లక్షలు మంజూరు చేశామని, రోడ్డు నిర్వహణకు రూ.కోటి 68 లక్షలు, గ్రామం మొత్తం మీద రూ.6 కోట్ల 61 లక్షల పనులు మంజూరు చేశామని, వీటిని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ప్రా



రంభి స్తామన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే బస్సు మంజూరు చేస్తామని అన్నారు. శ్రీరామనవమి తర్వాత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.




## డిగ్రీలో బకెట్ సిస్టం రద్దు

- మళ్లీ దోస్త్ విధానం తీసుకురానున్న ఉన్నత విద్యా మండలి
- నిరంతర పరీక్షల మూల్యాంకనం, జూన్‌లో ఫస్టియర్ క్లాసులు
- రాష్ట్ర ఉన్నత విద్యామండలి సమావేశంలో పలు నిర్ణయాలు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

డిగ్రీ కోర్సుల నిర్వహణలో భాగంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకునే బకెట్ ఆఫ్ కోర్సెస్ (బీవోసీ) సిస్టమ్‌కు ముగింపు పలికింది. మళ్లీ పాత విధానానికే జైకొట్టింది. శుక్రవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన వర్సిటీ వీసీల సమావేశాన్ని నిర్వహించారు. దోస్త్‌ను కొనసాగించాలని నిర్ణయించగా, బకెట్ సిస్టంను రద్దుచేయాలని పలువురు వీసీలు అభిప్రాయపడ్డారు. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి బకెట్ సిస్టంను రద్దుచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

### పెరిగిన కోర్సుల గందరగోళం

డిగ్రీ కోర్సుల్లో 2021 నుంచి బకెట్ ఆఫ్ కోర్సెస్(బీవోసీ)ని అమలుచేస్తున్నారు. మొత్తం డిగ్రీ కోర్సులను ఏ, బీ, సీ, డీ బకెట్లుగా విభజించారు. ఈ విధానంలో బీఎస్సీ గణితం తీసుకున్న విద్యార్థి సైకాలజీ వంటి కోర్సులను తీసుకునే అవకాశముంది. ఈ విధానంతో గతంలో పదుల సంఖ్యలో ఉన్న డిగ్రీ కోర్సులు 505 అయ్యాయి. సబ్జెక్టు కాంబినేషన్లు పూర్తిగా మారిపోయాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-04-2025



## శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారులో గల సుప్రసిద్ధ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి అష్టమి శనివారం పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.అష్టమి శనివారం సందర్భంగా ఉదయం నుండి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ఆలయం వద్ద గల ప్రముఖ అష్టముఖ కొనేరులో పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే అక్కడే గల శివాలయం తో పాటు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి గాంచిన అష్టముఖి కోనేరు లో స్నానమాచరించి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటే అష్ట కష్టాలు తొలగి అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొండమాచార్యులు మాట్లాడుతూ...అష్టమి శనివారం తోపాటు అమావాస్య శనివారం రోజుల్లో భక్తులు పవిత్ర అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించిస్వామివారిని దర్శించుకుంటే సకల కష్టాలు తగ్గుతాయన్నారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి రావడంతో ఆలయ ప్రాంగణం అంతాభక్తులతో కిటకిటలాడింది.ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## జగ్జీవన్ రాం జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకత్వం కావాలి

**సమానత్వం, సామాజిక న్యాయం కోసం, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రాం : యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డ్రెస్సెస్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించి సామాజిక న్యాయం కోసం, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించిన మహోన్నతుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జీవితం నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి మార్గ దర్శకత్వం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి మీవాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో ఏప్రిల్ 5, 1908 జన్మించిన జగ్జీవన్ రామ్ 1946 లో జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారత దేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా విధులు నిర్వహించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు, రాజకీయవేత్త, సంఘ సంస్కరణ కర్తగా, భారతదేశ నిర్మాణంలో అపూర్వమైన సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కొనియాడారు. భారతదేశ పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలను నిర్వహించడమే గాక ఉపరాష్ట్రపతిగా సేవలందించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ దక్కిందన్నారు. అంతేగాక దేశవ్యాప్తంగా గ్రీన్ రెవల్యూషన్ సమర్థవంతంగా అమలు చేసిన మహనీయుడు, బాంగ్లాదేశ్ స్వాతంత్రంలో ఆయన పాత్ర మరువలేని కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థి తలరాతలను మార్చేది విద్య ఒక్కటే అని, రాత్రింబవళ్లు కష్టపడి ఆర్జించిన విద్య సమాజాన్ని మార్చటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అంబేద్కర్ భవాని నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రేరేపణ పొందాలని, ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ కోరారు. అంతేగాక తెలంగాణ ప్రభుత్వం యువకుల వికాసం కోసం, రాజు యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులైన యువత ఈనెల 14వ తారీకు లోగా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ

## తొలి రాష్ట్రంగా తెలంగాణ..

**మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది. అని,గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని, దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని . ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు ఇది చారిత్రాత్మక నిర్ణయం అని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపినారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంఅని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతోందిఅని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నాగులవంచ గ్రామంలోని రేషన్ దుకాణల నందు లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రారంభించారు . కార్యక్రమంలో మండల మండల బిజెపి అధ్యక్షులు కొండ గోపి ,కాంగ్రెస్ పార్టీ మండల అదికార ప్రతినిది కూరపాటి కిషోర్ ,మండల కిసాన్ సెల్ అద్యక్షులు ,అత్మ కమిటి డైరెక్టర్ కొప్పుల గొవిందరావు, బీసీ సెల్ అద్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు,వంగూరి రమేష్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంభం వీరభద్రం, నాయకులు కాంద్ర పిచ్చయ్య ,ఓర్సు వీరబద్రం, వల్లంకొండ రామరావు , బందెల నాగర్జున , నారపోగు కొండలరావు , బొర్ర ప్రసాద్ మద్దినేని వెంకటేశ్వర్లు ,అనగాని రామరావు, అలస్యం బసవయ్య, బట్టు తిరుపతిరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేశ్ ,ఎల్లంపల్లి సతీశ్ , గురిజాల జయ ,గార్లపాటి కాంతరావు ,అలస్యం శంకర్ , ఎల్లంపల్లి సీతారామయ్య, వంకాయలపాటి గోపాలరావు పడిశాల ప్రసాద్ ,నన్నాక నాగెశ్వరావు ,వంకాయలపటి లచ్చయ్య ,తన్నీరు వెంకటేశ్వరరావు , గ్రామ పెద్దలు ,గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధానమంత్రి

## డాక్టర్ జగ్జీవన్ రావు 118వ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి సందర్భంగా నాగులవంచగ్రామంలోని జగ్గమ్మ సెంటర్ నందు బాబు జగ్జీవన్ రావు కాంస్య విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరగడం జరిగినది. ఈ కార్యక్రమానికి వంకయలపాటి సత్యనారాయణ ,కొల్లి బాబు, సామినేని బాబురావు, గంధం జగ్జీవన్ రావు, ముప్పిడి ఎంకన్న ,గంధం నాగార్జున్ రావు, కంచల్ల తిరుపతిరావు, లేతకుల రవికుమార్, కోట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- దళిత సంఘాల ఆత్మగౌరవానికి ప్రతికగా ఉన్న అంబేద్కర్ భవన్ మరమ్మతుకు 5 లక్షల నిధులు
- వచ్చే సంవత్సరం జయంతి నాటికి అన్ని విధాల అభివృద్ధి చేసి ఆధునికరించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రైల్వే కమాన్ వద్ద ఉన్న పాత అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన అధికార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మహనీయుల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు 5800 యూనిట్లు కేటాయించారని అన్నారు. అర్హులైన ఎస్సీ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని దళిత సంఘాల ప్రతినిధులకు సూచించారు. తద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా, మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు. దళిత సంఘాలు ఆత్మ గౌరవానికి ప్రతీకగా భావిస్తున్న పాత అంబేద్కర్ భవనం మరమ్మతులకు వారం రోజుల్లోనే రూ. 5 లక్షల నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం జయంతి నాటికి ఈ భవనాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునీకరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఎన్నో సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం.. ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ.., దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. ఈ జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## కోమట్లగూడెంలో ఘనంగా సన్న బియ్యం పథకం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని కోమట్ల గూడెం గ్రామం లో సన్న బియ్యం పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణంలో సన్నబియ్యం అందించే పథకం ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుములో రేవంత్ రెడ్డి , మధిర నియోజకవర్గ భట్టి విక్రమార్కుడు పేద బడుగు బలహీన వర్గాల అప్పన్న హస్తం గా ఆకలి పస్తులు ఉండకుండా కనీవినీ ఎరగని సంచలనాత్మక నిర్ణయం తీసుకొని భారత దేశంలోనే గర్వించదగ్గ నిర్ణయం పేదవాడికి బియ్యం ఫ్రీగా ఇచ్చేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు కానున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని ,అలాగే సన్న బియ్యం పథకంను పేద ప్రజలు అందరూ వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలోమధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని సొసైటీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తడికమళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవులూరి వెంకటరామిరెడ్డి, లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తడికమళ్ళ మహేష్, ఎక్కిరాల విద్యాసాగర్, సిపిఐ శాఖ కార్యదర్శి వేముల జానకి రాముడు, సిపిఐ మాజీ కార్యదర్శి ఆవులూరి రామిరెడ్డి, రాయల శ్రీనివాసరావు, డీలర్ దేశం సునంద, వేముల సీతారాములు, భక్తుల భాస్కర్, జక్కుల ఈరప్ప, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నామవరంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యతమైన ఆహారాన్ని తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు మాట ఇచ్చిన ప్రకారం చేశారు . పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ పాలాభిషేక కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు ,సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకుడు బండి ఉపేందర్ ,యువజన కాంగ్రెస్ నాయకుడు కొల్లి నరేష్ ,వలమల నరేష్ పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-04-2025


# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

## మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్..

## కాంగ్రెస్ నేత ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు ఎం. యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడ వాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచే సి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్,కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ చిన్నమ్మ కీ.శే. తూము కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బాబు రావు, నియోజక వర్గం కో – ఆర్డినేటర్ సతీష్ అరోరా ,డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు...

# 7న రాందేవ్ రావు హాస్పిటల్‌లో తల్లి పిల్లల ఉచిత వైద్య శిబిరం..

## సద్వినియోగం చేసుకోవాలి హాస్పిటల్ ఎండీ డాక్టర్ కే కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు,

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హెల్త్ బేగినింగ్స్, హెూప్ ఫుల్ ఫ్యూచర్స్' 'ఆరోగ్య కరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు' అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.దీన్ని పురస్కరించుకొని రాందేవ్ రావు హాస్పటల్ వారు వచ్చే సోమవారం (07/04/2025) తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 07/04/2025 న ఉ దయం 8.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత గైనెకలజీ కన్సుల్టేషన్, పెడియట్రిక్ కన్సల్టెషన్, మామోగ్రఫీ ( రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్‌పివి వాక్సినేషన్ ( ఫస్ట్ డోస్ మాత్రమే), జిఆర్‌బిఎస్, పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా చేయబడును. అని హాస్పిటల్ ఎండీ డాక్టర్ కే కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు, తెలిపారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కలెక్టర్ హనుమ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూర్



భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవైసీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాల్గొని విసునూరు దొర రామచంద్ర రెడ్డి అరాచకాలు ఎండగడుతూ ఆనాడు కమ్యూనిస్టులు స్థాపించిన గుత్పల దళం పార్టీలో చేరి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తొలి అమరుడైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో లక్ష్మి, భిక్కనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, తెరాస మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, బిజెపి గ్రామ అధ్యక్షుడు మెట్టు స్వామి, లింగంపేట యాదగిరి గౌడ్, బండమీది రాజు, కురుమ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి పూలమాల వేసి ఘనంగాని వాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకం ఎస్సీ ,ఎస్టీ, బిసి, మైనారిటీ ,క్రిస్టియన్, ఈబిసిబిడబ్ల్యు ఎస్ వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, ఇటిక్యాల వెంకటేశ్వర్ రెడ్డి, ఇటిక్యాల బాగా రెడ్డి, యూత్ నాయకులు ఈరస్వామి, బిజెపి నాయకులు చిన్నోళ్ల శంకర్, మూదం శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ నట్ట లింగం, పిల్లి సంతోష్, మాజీ ఉపసర్పంచ్ వడ్ల బ్రహ్మచారి, ఎమ్మార్పీఎస్ నాయకుడు నడిపొల్ల రామస్వామి, వంగూరు వెంకటేష్ కుమార్, గ్రామపంచాయతీ పిల్లి యాదగిరి, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు గౌరారంలో సీతారామ కళ్యాణోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

పెద్ద గౌరారంలో నేడు సీతారామ కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 7న గండ దీపాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి రథోత్సవ ఊరేగింపు ఉంటుందని తెలిపారు. 8వ తేదీన కుస్తీ పోటీలో ఉంటుందని పేర్కొ న్నారు. 12న హనుమాన్ జయంతి ఉంటుందని తెలిపారు. విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

# హైడ్రా కమిషనర్ వచ్చినా లెక్కేలేదంటున్న కబ్జాదారులు..

## సర్వే నెంబర్ 325లో పట్టపగలే అక్రమ నిర్మాణాలు..

## సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారు వచ్చి 2రోజులు గడవక ముందే గాజులరామారం డివిజన్ లోని సర్వే నెంబర్ 325లో పట్టపగలే అక్రమంగా నిర్మాణాలు చేయిస్తున్న కబ్జాదారులు. ఇంత భయం లేకుండా నిర్మాణాలు చెయ్యడానికి కారణం అధికారులు కబ్జాదారులను అరెస్టు చేసి జైలు కు పంపకుండా వాళ్ళు,లేక వాళ్లకు మద్దతు ఇచ్చే నాయకులు,అధికారుల కు లొంగడమే కారణమని ఇప్పటికైన అధికారులు తుతుమంత్రాంగ చర్యలు తీసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వచ్చే వారం ఈ అధికారుల పైన కలెక్టర్, హైడ్రా కమిషనర్ కి సిపిఐ పిర్యాదు చేస్తామని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.

# సిద్దాపూర్‌లో కోతుల బెడద..

## పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి





వర్ని మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉండటం, అవి మనుషులపై దాడి చేయడం, ముఖ్యంగా పిల్లలపై బలహీనులపై దాడి చేయడం నిజంగా భయానకమైన విషయం. అంతేకాకుండా, కోతులు కరిస్తే పిచ్చి కుక్క కరిచినప్పుడు ఇచ్చే ఇంజెక్షన్ (ARV) ఇవ్వాల్సి వస్తుందంటే, పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సిద్దాపూర్ గ్రామ ప్రజలు చేస్తున్న విజ్ఞప్తి చాలా న్యాయమైనది. గ్రామ నాయకులు పంచాయతీ సెక్రటరీ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులను రప్పించి, శాశ్వత పరిష్కారం కనుగొనడం చాలా ముఖ్యం. ప్రజలు బయట తిరగడానికి కూడా భయపడుతున్నారంటే, వారి సాధారణ జీవితం ఎంతగానో ప్రభావితమైందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ సమస్యను తేలికగా తీసుకోకూడదు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కోతుల బెడదను నివారించడానికి శాస్త్రీయమైన మరియు సమర్థవంతమైన మార్గాలను అన్వేషించాలని కోరుతున్నారు. ప్రజల భద్రత మరియు ఆరోగ్యం చాలా ముఖ్యమైనవి.వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# బోనల్‌లో ఏకగ్రీవంగా ఎస్టీ సెల్ అధ్యక్షుడు నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో బోనాలు గ్రామంలో ఎస్టి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తెలిపారు .బోనాలు గ్రామ ఎస్టీసెల్ అధ్యక్షుడు విశ్లావత్ శ్రీనివాస్ (రోడ్ తాండ)వర్కింగ్ ప్రెసిడెంట్ బర్మావత్ సంతోష్ (బంజారా తండా) జనరల్ సెక్రెటరీ బానోత్ రాజు (చింతలగుంట తండా) నెంబర్ మాలావత్ పీరియా బర్మావత్ పరశురాం ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే రాక

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండలంలోని రామ్ లక్ష్మణ్ పల్లి గ్రామం లో నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ వస్తున్నట్లు మహాదేవ్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్నం 2:30 ని లకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు .ఈ కార్యక్రమనికి ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హనుమాన్ బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని నర్సీ రోడ్డు ప్రక్కన గల శ్రీ మారుతి మందిరంలో హనుమాన్ జన్మోత్సవ, బ్రహ్మోత్సవాలను నిర్వహించడానికి దేవాదా య ధర్మాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా శనివారం బ్రహ్మోత్సవాల కరపత్రాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు, ఆలయ అధ్యక్షులు గుండేటి శంకర్,ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజు లు ఆవిష్కరించారు. ఈనెల 12వ తేదీన చైత్ర పౌర్ణమి సందర్భంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణలో ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు బోదు శేఖర్ ,శంకర్ సుధాకర్ పాల్గొన్నారు.

# వరి పంటపై ఆదాయాన్ని లెక్కించే విధానం పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



వరి పంట సాగులో వచ్చే ఆదాయాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధ్యయనం చేశారు.శనివారం బోధన్ మండలం లోని ఏరాజ్ పల్లి గ్రామ శివారు లోని పంట పొలం పరిశీలించారు.డివిజనల్ గణాంక అధికారి లక్ష్మా రెడ్డి, మండలం గణాంక అధికారి అశోక్ కుమార్ లు వ్యవసాయ అధికారులు పంట ఆదాయాలను వివరించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 06-04-2025


## ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శక్కర్ నగర్ లో గల జగ్జీవన్ రావ్ విగ్రహానికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాల పాటు ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ప్రజల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాస్, తాసిల్దార్ విఠల్,సిఐ వెంకటనారాయణ ,నాయకులు శరత్ రెడ్డి,రవీందర్ యాదవ్,గంగారెడ్డి,గుండెడి రాములు,పాషా మోహినుద్దీన్,రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, మహా లక్ష్మి ట్రస్ట్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దేశంలో మచ్చలేని నిస్వార్థ నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్న తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఎడపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు కుర్నాపల్లి, ఎఆర్పీక్యాంప్, మంగల్పాడ్ గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాలలో ఆయన విగ్రహానికి,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళ్పహాడ్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జయ ప్రకాష్, ఐకేపీ ఏపిఎం గంగారాం తో పాటు సిబ్బంది జగ్జీవన్ రాం జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాట్లాడుతూ... అనగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్రామ్ చూపిన బాటలో అందరూ నడవాలని అన్నారు.దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మేతరి గంగా ధర్ ఉపాధ్యక్షుడు జోగ్గారి నరేందర్ సంఘం పెద్దలు, కర్రోల గంగారం, మస్కూరి గంగాధర్, బుడ్డ పోశెట్టి,తోకలి అబ్బులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సాయిచిరు,బాలాజీ, గంగాకిషన్ లక్ష్మణ్ మెగావత్ సరిదాస్, గ్రామ పెద్దలు నాగరాజు, సిహెచ్ రాజేందర్, నాగరాజు, అంబేద్కర్ సంఘ యువకులు బురడి జయరాం, సాయి కుమార్, రంజిత్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కుంట శ్రీను, ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు నల్లమోతు ఉపేందర్ రావ్ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడి యొక్క సేవలను ప్రసంగించిన వక్తలు ఘనంగా కొనియాడినారు. నిబద్ధతతో ,క్రమశిక్షణతో వందలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దినాడని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు , పి ఆర్ టి యు పెన్షనర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు, రాష్ట్ర నాయకులు కృష్ణమోహన్, సాదు లక్ష్మణరావు ,రిటైర్డ్ ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,యూటీఎఫ్ మండల నాయకులు ఉదారపు నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు, పిఆర్టియు నాయకులు ప్రభాకర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు ,ఉపాధ్యాయుడు బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పెన్షన్ ఫారాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మార్చి 31వ తేదీన రిటైర్ అయిన నల్లమోతు ఉపేందర్ రావుకు మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు పెన్షన్ ఫారాలను అందజేసినారు. కార్యక్రమంలో నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తివెంకటేశ్వరరావు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, పాతర్లపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదారపు నాగేశ్వరరావు,పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణ ,సి ఆర్ పి పద్మజ, పాల్గొన్నారు.



## ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### నివాళులు అర్పించిన బ్లాక్ అధ్యక్షులు తూము వేణు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మాజీ ఉప ప్రధాని డా'.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు: బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం స్వాతంత్ర సమరయోధులు, దళిత జన బాంధవులు మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గురజాల రమేష్ గురూజాల బాలకృష్ణ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొని మూసాపేట్ గుడ్స్ షెడ్ రోడ్లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీహార్ రాష్ట్రం లోజన్మించిన బాబు జగ్జీవన్ రామ్ భారత జాతీయ కాంగ్రెస్లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు సామాజిక న్యాయం సమానత్వం కోసం, ముఖ్యంగా అణచివేతకు గురైన వారి కోసం పోరాడారు భారత రాజ్యాంగ సభ సభ్యుడు భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు దళితుల హక్కులు వారి సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కృషి చేశారు లోక్సభకు ఎన్నికై కేంద్ర మంత్రి గా వివిధ క్యాబినెట్ పదవులను నిర్వహించారు అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తుగా భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం, పద్మ విభూషణ్ను ప్రదానం చేసింది భారత రాజకీయాలు, సామాజిక న్యాయం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని నేటికీ అందరు గుర్తు చేసుకుంటారని వారు అన్నారు ఈ కార్యక్రమం అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, జోజమ్మ, గణేష్ యాదవ్, గోకర్ల లక్ష్మి నారాయణ, ఉప్పు మల్లేష్, ఎండీ నయీమ్, పి. సాయిరాం, ఎండీ పాషా, గణపతి రావు, మోహన్ రావు, ఆనంద్ రావు, లక్ష్మి, పుష్పలత, ఈశ్వరమ్మ, నభి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమికి పూర్తైయిన ఏర్పాట్లు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సారంగపూర్ శివారులోని ఎన్సీఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ వద్దగల శ్రీకోదండ రామాలయంతో పాటు పోచారం, ఏ ఆర్పీ క్యాంపు, జైతాపూర్,ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీరామమఠంలలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఆలయ కమిటీలి ఏర్పాట్లను చేశారు.ఆలయాలన్ని ఎల్ఈడి లైట్లతో సుందరంగా తీర్చిదిద్దారు. ఉగాది నుండి శ్రీరామ నవమి,మరుసటి రోజు వరకు శ్రీ సీతారామ కళ్యాణం, పట్టాభిషేకం,యజ్ఞ హెూమాలతో ఘనంగా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. నేడు ఆలయంలో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు.ఇట్టి మహెూన్నతమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

## బాబు జగ్జీవన్ రామ్ సంస్కరణలు ఆదర్శంగా తీసుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగన్జీవన్ రామ్ అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చారని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగన్జీవన్ రామ్ భారత దేశానికి స్వతంత్రం తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని, దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత దేశంలో అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు. బాబు జగన్జీవన్ రామ్ ఎల్లప్పుడూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడేవారని, ఆయన చేసిన సేవలు, సంస్కరణలు అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, దానిలో భాగంగానే అందరం స్వేచ్ఛ,సమానత్వం అనుభవిస్తూ 5 సంవత్సరాలకు ఒక సారి ఎంజియాలు జరిపి ప్రజా ప్రతినిధిని ఎన్నుకుని పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కించపరుస్తూ అన్ని వ్యవస్థలను నిరుగరుస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తుందని, దానిని అణచివేయడానికి రాజ్యాంగాన్ని కాపాడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో మన వంతుగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు కొనసాగుతాయని అందులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల సుధాకర్ రావు, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, ప్రొఫెసర్ విద్యా సాగర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,లవంగ ప్రమోద్, బొబ్బిలి రామకృష్ణ, ఎస్సీ సెల్ వినయ్, ఎస్టీ సెల్ సుభాష్ జాదవ్, స్వామి గౌడ్, సంగెం సాయిలు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ కమీషనరేటు కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ. ఆర్ ) ఎ. రామచంద్ర రావు ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి మాట్లాడుతూ 1908 ఎప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా జిల్లా చంద్వా గ్రామంలో జన్మించారన్నారు. అతడు ముట్టుకున్న కుండలో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనానికి గురయ్యాడన్నారు. సామాజిక, రాజకీయ, బానిసత్వం పై జీవితాంతం యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు. స్వరాజ్య ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగినది అన్నారు. ఈ కార్యాక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (అడ్మిన్), శ్రీనివాస్ (వెల్ఫేర్), శేఖర్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్, సి.సి.ఆర్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంట్ సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-04-2025


# వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ నిశ్శబ్దం వెనుక అంతరిమేంటి?

- మైనార్టీలకు అండగా ఉండాల్సిన సమయంలో రాహుల్ ప్రియాంక బెంగుళూరు చూపించారు.
- గాంధీ టోపీలు పెట్టుకొని ఓట్లు దండుకోవడం తప్ప కాంగ్రెస్ మైనార్టీలకు చేసింది ఏంటి?
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో ఏర్పాటుచేసిన ప్రైవేటు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం టేకుల సోమారం కోయిలగూడెం టైగర్ గ్రామాల్లో ఎండిపోతున్న పట్టపొలాలను పర్యవేక్షించారు. ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనను తానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్‌కి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్‌తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతాలలో రైతుల పడే ఆవేదన చూసి గుండె బరువెక్కి పోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. నీటి నిర్వహణపై అవగాహన లేని దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం పంట పొలాలను ఎండబెట్టుతుందని ఆవేదన వ్యక్తపరి చారు. రైతులను హరిగోస పెట్టుతోందని ఆమె ఎండగట్టారు. అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. పట్ట నష్టం పోతున్న రైతులకు అన్యాయం జరిగితే, టిఆర్ఎస్ పక్షాన వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ ఆధ్వర్యంలో పదాధికారుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశం జరిగింది. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పదాధికారుల సమావేశాన్ని ఉద్దేశించి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని పోలింగ్ బూత్ లలో పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, పోలింగ్ బూత్ వారీగా సమావేశాలను నిర్వహించి పార్టీ సిద్ధాంతాలు, విజయయాత్రను ప్రజలకు వివరించాలన్నారు. ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, పొలింగ్ బూత్ వారీగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే మోహన్ రెడ్డి, మాజీ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ కంచెటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పోతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కాంగ్రెస్ పాదయాత్ర...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ నాయకులు తెలిపారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచే ప్రయత్నాలు చేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమని అభివర్ణించారు. బీజేపీ నాయకులు సన్న బియ్యం కార్యక్రమాన్ని తమ ఘనతగా చెప్పుకోవడం మానుకోవాలని హితవు చేశారు. మోదీ పథకం ఉంటే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో సన్న బియ్యం ఇవ్వాలని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు యాదగిరి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, గ్రామ అధ్యక్షులు బంజా కామప్ప, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, బోధన్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, నారాయణ, అమానుల్లా షరీఫ్, శంకర్ నాయుడు, దూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్, భాస్కర్, ఎల్లయ్యయాదవ్, హన్మంత్ రెడ్డి, సంజయ్, నవీన్, మండల పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా జడ్జి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిజామాబాద్ జిల్లా సెకండరీ జడ్జి టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈమేరకు శనివారం సందర్భంగా అష్టముఖి కోనేరులో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట ఆలయ ఈఓ నాయికం రాములు, సిబ్బంది రఘు, తదితరులు ఉన్నారు.

# ప్రెసిడెన్సీ విద్యార్థులకు నేషనల్ స్పేస్ సొసైటీ ప్రతిష్టాత్మక గౌరవం

## అభినందించి హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రెసిడెన్సీ హై స్కూల్ విద్యార్థులకు "నేషనల్ స్పేస్ సొసైటీ" ప్రతిష్టాత్మక గౌరవం దక్కింది. నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ ఎస్ ఎస్) స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ అనే గ్లోబల్ పోటీలో పాల్గొని ప్రతిష్టాత్మకమైన "యంగర్ హానరబుల్ మెన్షన్ " పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులు రూపొందించిన "ఔరా" ప్రాజెక్ట్‌కు నేషనల్ స్పేస్ సొసైటీ నుంచి ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో జి. రిత్విక్ విరాట్, శిండే సాయి గణేశ్, ఏ. ఈశ్వర్ రెడ్డి, ఉషం నోవా ఫిలేమాన్, మిథిలేశ్ మహాజన్ ఉన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థుల కఠిన ప్రయత్నం, గురువుల ప్రోత్సాహం, పాఠశాల నిర్వహణ మండలి సహాయం అందించారు. ప్రెసిడెన్సీ హై స్కూల్ తమ విద్యార్థులకు ప్రగతి సాధనలో సహకరిస్తూ, ఇలాంటి అంతర్జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు ముందుండి ప్రోత్సహిస్తుందని ప్రకటించింది. ఈ గొప్ప విజయంపై పాఠశాల చైర్మన్ నల్ల శమంతా రెడ్డి, ప్రిన్సిపాల్ పవన కుమార్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. "ఔరా" ప్రాజెక్ట్ ద్వారా, విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష నివాస వ్యస్థలపై గొప్ప పరిశోధనలు చేసే అవకాశం పొందారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## నివాళులర్పించిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నిజామబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో గల సమావేశ హాల్లో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలలో జన్మించి ఉన్నంత విద్య అభ్యసించి భారత స్వతంత్ర ఉద్యమం పాల్గొని మొట్టమొదటి భారత ప్రభుత్వంలో చిన్న వయసులోనే క్యాబినెట్ మంత్రిగా చేరి అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించాదాని కొనియాడారు. అంటరాని వారీగా పరిగణించే సమాజానికి సమానత్వం సాధించినందుకు అనగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన శ్రమజీవిగా ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బంటు వసంత్, కిరణ్ కుమర్ గౌడ్, మాణిక్ రాజ్, ఆశా నారాయణ, ఎర్రం విగ్నేష్, భూమేశ్వర్, మేదరిశేఖర్, ఎస్. అశోక్, గోపాల్ రెడ్డి, రఘువీర్, చరణ్, నారాయణదాసు, రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఇందూరు జిల్లా ప్రముఖ ఈశ్వర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం తెలుసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారు. వారి జయంతిని స్మరిస్తూ జరుపుకునే 'సమానత్వ దినోత్సవం' సందర్భంగా సామాజిక సాధికారత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ ప్రముఖ రేంజర్ల నరేష్, ఇందూరు విభాగ్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ గిరి జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్, జిల్లా ప్రముఖ ఈశ్వర్, జిల్లా వ్యవస్థ సురేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు వెంకటకృష్ణ, నగర కార్యదర్శి బంజారి బాలకృష్ణ, కంటేశ్వర్, దుర్గా దాస్, నాలుగు జిల్లాల నుంచి విచ్చేసిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే కమన్ వద్ద గల అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దండు శేఖర్, సత్యప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు, నాయకులు చింతకా యల రాజు, ప్యాట సంతోష్, యేం డల ప్రసాద్, మంజుల యాదవ్, విట్టల్, నరేష్, సాదిక్, అగ్గు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీజేవైఎం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. బీజేవైఎం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యుడు కల్పే చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మూసాపూర్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వేసవి తాపంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర నారాయణ, సాయి వర్ధన్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నీరటి మహిపాల్, తులసి రామ్, శ్రావణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, హరికృష్ణ, సతీష్, సుస్మిత్ గౌడ్, శంకర్, రామా గౌడ్, రంగాచారి, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## కోదండ రామచంద్రస్వామి ఆలయంలో

# 108 సామూహిక హనుమన్ చాలీసా పారాయణం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని తిప్పారం తాండా లో శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయం లో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసములతో 108 సామూహిక హనుమన్ చాలీసా పారాయణం శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారుహా ఈ కార్యక్రమానికి మల్లంపల్లి మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం చేసిన భక్తులకు ఎల్లవేళలా స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజిత్ కుమార్, వేదయోగి, మహారాజ్ లతోపాటు సురేష్ అక్కరాం స్వామి, సంత్ ప పల్వేందర్, నూనె రమేష్ వాల్మీకి ఆశ్రమ గురుకుల అధ్యక్షులు హైదరాబాద్, సుజిత్ కుమార్ పులారి రామ్లాల క్షేత్రం కామారెడ్డి దక్షిణ విభాగం, మాజీ జెడ్పిటిసి తానాజీరావు హాజరై హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బాబు జగ్జీవన్ రావు సేవలు చిరస్మరణీయం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా,దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రావు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘసంస్కర్తగా, సమతా వాదిగా,రాజకీయవేత్తగా జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. వెనకబడిన వర్గాల వారికి సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికై కృషి చేశాడన్నారు.దేశంలో హరిత విప్లవం, దేశంలో వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో ఆయన అందించిన సహకారం గొప్పదని తెలిపారు. కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత అని, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని కొనియాడారు. 40 సంవత్సరాలు పార్లమెంట్లో అనేక పదవులు నిర్వహించారని,దేశంలో సుదీర్ఘకాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డ్ ఆయన సొంతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బి లింగయ్య, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, ఎస్ భాను, టీఎంసీ ఇంచార్జ్ ఏ రఘురాం, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంపిడిఓ కార్యాలయంలో.....

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,దేశానికి, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భారీగా విరాళం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని తిప్పారం తాండా గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భారీగా విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గుర్జల్ తాండకు చెందిన రవడ్యా సర్దార్ 51000/-, కాయితి పెట్ సంఘం తండా కు చెందిన మంజ బాదల్ సింగ్ 5000/-, గొల్లడి తండకు చెందిన బస్సి మోహన్ 5100/-, తి ప్పరాం తాండకు చెందిన మంజ హరి సింగ్ 10020/-, గొల్లడి తండకు చెందిన బస్సి మంగల్చంద్ 5100/-, గొల్లడి తాండ కు చెందిన మంజ దౌలత్ రామ్ 5600/-, గుర్జాల్ తాండ కు చెందిన బస్సి గణేష్11200/-గుర్జల్ తాండ కు చెందిన మంజ ప్రకాష్ 2100/- విరాళం గా అందజేశారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువా తో కప్పి సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి రామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిప్పారం తండా ప్రజలు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన టిఎన్జీవోస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని నగరంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిఎన్జీవోస్ పక్షాన ఆ మహానుభావుని భవ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించి స్మరించుకున్నరు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు, జిల్లా ప్రజలందరికీ మహనీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ... ఆ మహానుభావుని ఆశయ సాధనకు ఉద్యోగులు, ప్రజలందరూ నడుచుకోవాలని, సమాజ హితం కొరకు ప్రజలందరూ ఐక్యంగా ఉండి కుల, మత రహిత సమాజం కోసం పాటుపడుతూ నవ సమసమాజ స్థాపనకై కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షు చిట్టి నారాయణ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, సలహాదారులు వనమాల సుధాకర్ తదితరులు హాజరై నివాళులర్పించారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

### బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దామని నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవాన్ రామ్ జయంతి సందర్భంగా రైల్వే కమాన్ దగ్గర గల ఆయన విగ్రహానికి బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవాన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త అని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్షి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, గౌరవ సలహాదారులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని పై దాడి చేసిన వారిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం రాకాసి పేట్ కాలనీలో శనివారం మున్సిపల్ కార్మికుడు వెండి అశోక్ కుమార్ తన విధులలో భాగంగా చెత్త సేకరణ కొరకు వెళ్ళాడు. చెత్త సేకరణ కొరకు వెళ్లిన తన పై స్థానికులు మహమ్మద్ ఖలిం,ఇమ్రాన్, షేక్ ఆహమ్మద్ లు కలిసి దాడి చేసినట్లు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు వెండి అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టిన సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో శనివారం బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడి యారం శ్రీహరి ఆధ్వర్యంలో టిఎన్జీవో సభ్యులు బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు స్వాతంత్ర్య పోరాటాలు చేసిన సేవలకు కొనియాడుతూ ఆయన ఆచరించిన మార్గంలో అందరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అంజయ్య, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేశ్ లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్లో శనివారం ప్రజలకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని లేని వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపి చెప్పొద్దని అన్నారు. సైబర్ నేరాల వలలో పడి మోసపోవద్దని ప్రజలకు పోలీసులు సూచించారు.



# టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్ కు ఏర్పాట్లు పూర్తి

### వివరాలు వెల్లడించిన బీసీసీఐ ప్రతినిధి గాజుల మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా ప్రజల ఆహ్లాదం కోసం, క్రికెట్ క్రీడాభిమానుల అభిరుచుల మేరకు వారిని ఉర్రూతలూగించే విధంగా టాటా ఐపిఎల్ ఫ్యాన్ పార్క్ కోసం ఏర్పాట్లు పూర్తయినట్లు బీసీసీఐ ప్రతినిధి గాజుల మోహన్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ గ్రౌండ్లో శని ఆదివారాలు రెండు రోజులపాటు లైవ్ క్రికెట్ ను ఉచితంగా ప్రదర్శించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఐపీఎల్ గతంలో కంటే పెద్ద ఎత్తున, వినోదాత్మకంగా, ఉత్తేజకరంగా మారిందని, ఇందూర్ క్రికెట్ ప్రేమికుల కోసం నగరంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్ లో శని, ఆదివారలు ఫ్యాన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రికెట్ క్రీడాభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈలలు, చీర్స్, ఫేస్ పెయింట్, అరుపులు, వెర్రి విన్యాసాలు, ఈసారి అంతా అభిమానుల గురించే క్రికెట్, క్రీడలు, ఇష్టమైన జట్లు మరిన్నింటిపై అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేయడంతో ఐపీఎల్ 2025 అభిమానులను ఫ్యాన్ పార్క్‌లతో తీసుకువస్తున్నదని, దేశంలోని 50 నగరాల్లో అభిమానులను తాకుతూ ఫ్యాన్ పార్క్స్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్‌ను ఆక్రమించుకోనున్నాయని తెలిపారు. ప్రతి వేదిక ఈ యాక్షన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని, ప్రతి ఉత్కంఠభరితమైన క్షణాన్ని పెద్ద తెరలపై బంధించి, అభిమానులకు స్టేడియంను కల్పించే అనుభవాన్ని అందిస్తుందన్నారు. ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఐపీఎల్ అధికారిక స్పాన్సర్ల సంగీతం, వస్తువులు, ఆహార దుకాణాలు, పానీయాలు కొన్ని వినోద కార్యక్రమాలతో ఆనందం ఉత్సాహం రెట్టింపు అవుతాయన్నారు. కాబట్టి ఏ అభిమాని కూడా దీన్ని మిస్ చేసుకోవద్దన్నారు. ఈ సరదా అంతా చూస్తుంటే అభిమానులు స్టేడియంలో తమ జట్లను ప్రోత్సహిస్తున్నట్లు అనిపించవచ్చన్నారు. థ్రిల్, ఉత్సాహాన్ని పెంచడానికి ఫ్యాన్ పార్క్‌లకు వచ్చే సందర్శకులు తమ అభిమాన జట్టు, ఆటగాడు లేదా క్రికెట్ పట్ల తమ ప్రేమను వ్యక్తపరచడం ద్వారా తమ అభిమానుల క్షణాన్ని ప్రదర్శించడానికి అర్హులన్నారు. ప్రతి సీజన్ మునుపటి కంటే పెద్దదిగా మారుతున్నందున ఈసారి 10 లక్షలకు పైగా క్రికెట్ అభిమానులు ఫ్యాన్ పార్కుల వద్ద ఈ పిచ్చిని అనుభవించే అవకాశం ఉందన్నారు. ఇందూర్ నగరంలోని ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సంఘాన్ని సజీవంగా తీసుకురావాలని బౌండరీలు, హ్యాట్రిక్‌లు స్పిన్ హిట్‌లను వీక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### నివాళులు అర్పించిన షేక్ కైసర్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

స్వాతంత్ర్య సమర యోధుడు,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ,సామాజిక విప్లవ యోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్.అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని అన్నారు.

## షెడల్డ్ కులాల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం మామిడి పల్లి గ్రామం, షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం మామిడిపల్లి శాఖ ఆధ్వర్యంలో, బాబు జగ్జీవన్ రామ్ జయంతిని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ భవన్ లో,ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మామిపల్లి శాఖ షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంఘం అధ్యక్షులు దుడ్డు శేఖర్ మాట్లాడుతూ, జాగ్జీవన్ రామ్, దళితబహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేశారని, భారతదేశానికి ఉపప్రధానిగా విశేష సేవలందించిన స్వాతంత్ర సమర యోధుడని అన్నారు.ఆయన సమసమాజ స్థాపనకై కృషీవలుడని అన్నారు. ఆయన 30 సంవత్సరాలు వివిధ శాఖలో మంత్రిగా, చాలా కాలం క్యాబినెట్ మంత్రిగా పని చేశారని అన్నారు.కార్యక్రమం లో ఈయనతోపాటు కార్యదర్శులు డిసి గంగాధర్, గౌరవ అధ్యక్షులు బండారి రాములు, దయ్యాల కర్రెన్న, కోశాధికారి భూపతి, ఎర్రన్న, సంఘం నాయకులు పెండ అనీల్, పెండ స్వామి, కూన రాజేశ్వర్ భూపతి, వినోద్ కుమార్, తలారీ బుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-04-2025)MA_times of varha main (13-2).qxd 4/5/2025 8:00 PM Page 7



## పంపుసెట్ వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని గుడిపల్లి వెంకటాపూర్ గ్రామంలో తన తండ్రి కొట్టే రాజయ్య పటేల్ జ్ఞాపకార్థం, చిన్న కుమారుడు కొట్టే విహాన్ బాబు జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన కొట్టే సంపత్ కుమార్ పటేల్ ప్రజల సౌకర్యార్థం చేతి పంపు కు పంపు సెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేతిపంపు ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు తన తనయుని జన్మదినం సందర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం పంపు సెట్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు తనకున్నంతలో సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు సమస్యలు పరిష్కరించే విధంగా వారికి లబ్ధి చేకూర్చే విధంగా ముమ్మరంగా పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుల్లూరి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్ కుమార్, ఓరగంటి సురేందర్ లు తెలిపారు. శనివారం పట్టణంలోని 4వ వార్డు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతంలో నిలిచిన చెట్లను, చెత్తాచెదారాన్ని చదును చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఇండ్లను ప్రజలు వినియోగించుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## రెండు రోజులలో దొంగతనం కేసును ఛేదించిన మాక్లూర్ పోలీసులు.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామంలో రెండురోజులక్రితం జరిగిన దొంగతనం కేసును మాక్లూర్ పోలీసులు సేదించారు.గ్రామానికి చెందిన దేవానందం తన ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి ఆరున్నార తులాల బంగారం అపహరించారని మాక్లూర్ పోలీసులకు పిర్యాదు చేశారు. అయితే మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ పోలీసులతో కలిసి మానిక్ బండార్ చెక్కవద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానితంగా తిరుగుచున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొనివిచారించగా,నిందితుడు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని, మహారాష్ట్రకు చెందిన నాందేవ్ జ్ఞానేశ్వర్ అని, మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు. నిందితుడు జిల్లాలోని బాల్కొండ, వేల్పూర్, జక్రాన్ పల్లి మండలాలో దొంగతనం కేసులో నిందుతుడని ఈమధ్యనే బెయిల్ పై వచ్చి దొంగతనం చేశాడని, అసిస్టెంట్ కమిషినర్ ఆఫ్ పోలీస్ ఎల్ రాజు, వెంకట్ రెడ్డి తెలిపారని, నిందుతుది దగ్గరనుండి 60 గ్రాముల బంగారం రికవరీ చేశామని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. చాకచక్యంగా వ్యవరించి రెండురోజులలో కేసును చెదించి మాక్లూర్ ఎస్ ఐ ని, వారి పోలీసులను ఉన్నదికారులు,ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999